## పంచాయతీ ఎన్నికల్లో పోటీకి ఎవరు అర్హులు?

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నో వివాదాల అనంతరం రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది మొదటి విడత ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ కూడా నేటి నుండి ప్రారంభం కానుంది. రాజకీయాలకు అతీతంగా ఈ ఎన్నికలు జరుగుతున్నా పార్టీల హడావిడి ఎక్కువగానే ఉంటుంది. గ్రామస్థాయిలో కీలకం కావడంతో పోటీ చేయాలని ఆశించే వారి సంఖ్య కూడా ఎక్కువే! అసలు ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎవరు అర్హులు, ఎవరు అనర్హులు?

**21 సంవత్సరాలు ...ఇద్దరు పిల్లలు**

పోటీ చేసే అభ్యర్థి సంబంధిత గ్రామ పంచాయతీ ఓటరుజాబితాలో తప్పని సరిగా నమోదై ఉండాలి. నామినేషన్ పరిశీలన నాటికి 21 సంవత్సరాల వయసు నిండి ఉండాలి. ఇద్దరు పిల్లల కన్నా ఎక్కువ సంతానం ఉంటే ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హుడు. అయితే, ఈ నిబంధన 1995 మే 31 నుండే అమలులోకి వచ్చింది. అంతకుముందే ఎక్కువ సంతానముంటే పోటీకి అనుమతిస్తారు. దత్తత ఇచ్చిన పిల్లలను కూడా జన్మనిచ్చిన తల్లిదండ్రులకు చెందిన పిల్లలుగానే పరిగణిస్తారు. ముగ్గురు పిల్లలు వుండి వారిలో ఒకరిని దత్తత ఇచ్చినా అనర్హుడిగానే పరిగణిస్తారు. మొదటి భార్య ద్వారా ఇద్దరు పిల్లలు వుండి ఆమె మృతిచెందాక రెండో భార్య ద్వారా మరొకరిని కంటే అతనికి ముగ్గురు సంతానంగా పరిగణిస్తారు. అతని రెండో భార్య ఒక్క సంతానం కలిగి ఉన్నందున ఆమె పోటీ చేసేందుకు అర్హురాలవుతుంది. ముగ్గురు పిల్లలు ఉన్న వ్యక్తికి నామినేషన్ పరిశీలనకు ముందు ఒకరు చనిపోతే ప్రస్తుతం వున్న పిల్లలను లెక్కలోకి తీసుకుని పోటీకి అర్హతను ఇస్తారు. ఇద్దరు పిల్లలు వుండి భార్య మళ్లీ గర్భవతి అయినా పోటీకి అనర్హులు అవుతారు.




**రాజీనామా ఆమోదం పొందిన తరువాతే...!**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థల్లో ఉద్యోగం చేస్తున్న వారు పోటీకి అర్హులు కారు. నామినేషన్ పరిశీలన తేది నాటికి పోటీచేస్తున్న వారు తమ ఉద్యోగానికి రాజీనామా చేసి అది ఆమోదించిన తర్వాత మాత్రమే పోటీకి అర్హులుగా పరిగణిస్తారు. అంగన్‌వాడీ వర్కర్లు , ఆర్టీసి ఉద్యోగులు, నీటి వినియోగదారుల సంఘం సభ్యులు ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం లేదు. స్వచ్ఛంద సంస్థలు, మత సంబంధిత ధార్మిక సంస్థల చైర్మన్లు, సభ్యులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం వుండదు. రేషన్ దుకాణం డీలర్, సహకార సంఘాల సభ్యులు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులవుతారు. అభ్యర్థిని ప్రతిపాదించే వ్యక్తి అదే వార్డు, ప్రాదేశిక నియోజకవర్గం నుంచి పోటీ చేయవచ్చు.

**నామినేషన్లు ఇలా...**

అభ్యర్థి తప్పడు సమాచారం ఇచ్చినా నామినేషన్ మొదట తిరస్కరించరు. అభ్యర్థిపై ఇతరులు ఫిర్యాదు చేస్తే దానికి రిటర్నింగ్ అధికారి అభ్యర్థి ఇచ్చిన నామినేషన్ పత్రాలలో ఇచ్చిన సమాచారం తప్పు అని భావించినా ఐపీసీ సెక్షన్ 177, క్రిమినల్ పోసీసర్ కోడ్ 195 ప్రకారం అదే ప్రాంతానికి చెందిన న్యాయస్థానంలో ఫిర్యాదు చేయాలి తప్ప నామినేషన్ తిరస్కరించరాదు. అలాగే మతిస్థిమితం లేని వ్యక్తి పోటీకి అనర్హుడు. నామినేషన్ వేస్తున్న వ్యక్తి ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు అదేరోజు ఇవ్వకపోయినా నామినేషన్ పత్రాలను తీసుకోవాలి. చెక్‌లిస్టులో ఎలాంటి పత్రాలు సమర్పించలేదని నమోదు చేయాలి. నామినేషన్ల చివరి తేదీ సాయంత్రం 5 గంటలలోపు సంబందిత డ్యాక్యుమెంట్‌లను సమర్పించాలి. ఆ తర్వాత ఇచ్చినా స్వీకరించరు. నామినేషన్ తిరస్కరణ అనేది పరిశీలనలో నిర్ణయిస్తారు. ప్రతిపాదకుడి సంతకం ఫోర్జరీ అని తేలితో రిటర్నింగ్ అధికారి విచారణ తర్వాత నిర్ధారించి నామినేషన్ తిరస్కరించవచ్చు. అభ్యర్థి గరిష్ఠ ంగా నాలుగు సెట్ల నామినేషన్లను వేయవచ్చు. అభ్యర్థి ఎన్ని నామినేషన్లను వేసినా ఒక్కదాన్నే పరిగణలోకి తీసు కుంటారు. నామినేషన్ వేసేందుకు అభ్యర్థి, ప్రతిపాద కుడితోపాటు మరో ముగ్గురిని మాత్రమే రిటర్నింగ్ అధికారి తన గదిలోకి అనుమతి ఇస్తారు. నామినేషన్‌లో అభ్యర్థి సంతకం మర్చిపోయినా నామినేషన్ తిరస్కరణకు గురవుతుంది.

## ఇంటర్ ప్రాక్టికల్స్ సిలబస్ తగ్గింపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్‌లో సైన్స్ విద్యార్థులకు 2020-21 విద్యాసంవత్సరం ప్రాక్టికల్స్ సిలబస్‌ను తగ్గిస్తూ ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయం తీసుకుంది. కరోనాతో పనిదినాలు కుదించడం వల్ల 30శాతం ప్రాక్టికల్ సిలబస్‌ను తగ్గిస్తున్నట్లు బోర్డు కార్యదర్శి వి.రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్జెక్టుల వారీగా తొలగించిన సిలబస్‌ను బోర్డు వెబ్‌సైట్ bie.ap.gov.inలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. ప్రాక్టికల్ పరీక్ష ప్రశ్నాపత్రం 70శాతం సిలబస్‌తోనే ఉంటుందని తెలిపారు. తొలగించిన థియరీ సిలబస్‌ను కూడా వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు వివరించారు.

## వృద్ధురాలు సజీవదహనం

ప్రజాశక్తి - వేపాడ (విజయనగరం)

వేపాడ మండలం కేంద్రంలో ఓ వృద్ధురాలు సజీవ దహనమైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వేపాడ ప్రెస్‌క్లబ్‌కు ఆనుకొని ఉన్న పాకల్లో కిమిడి జోగులమ్మ (65), పటాన్ చాందిని వేర్వేరుగా నివాసముంటున్నారు. తెల్లవారుజామున వీరి పాకలకు నిప్పంటుకుంది. పక్షవాతంతో మంచాన ఉన్న జోగులమ్మ ఆహుతైంది. పటాన్ చాందిని ప్రమాదం నుంచి బయటపడింది.

## లబ్ధిదారుల ఇష్ట ప్రకారమే ఇళ్ల నిర్మాణం : మంత్రి చెరుకువాడ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం రూరల్ (పశ్చిమగోదావరి)

అర్బన్ హౌసింగ్ స్కీమ్‌లో లబ్ధిదారుల ఇష్ట ప్రకారమే ఇంటి నిర్మాణాలు జరుగుతాయని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. గురువారం తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలోని భారతీయ విద్యా భవన్ స్కూల్ ప్రాంగణంలో 13 జిల్లాల గృహ నిర్మాణ శాఖ క్షేత్రస్థాయి సిబ్బందితో పట్టణ గృహ నిర్మాణ పథకం (బిఎల్‌సి)పై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో నిరుపేదలకు 30.75 లక్షల గృహాలను నిర్మించేందుకు లబ్ధిదారులను గుర్తించామని మంత్రి తెలిపారు. అర్బన్ హౌసింగ్ స్కీమ్‌లో మొదటి ఫేజ్‌లో 15.10 లక్షల ఇళ్లను నిర్మిస్తామన్నారు. లబ్ధిదారులకు జియో ట్యాగింగ్ పూర్తి చేసి ఈనెల 31లోపు మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులకు సూచించారు. కాంట్రాక్టర్లకు వారం రోజుల్లోనే బిల్లులు చెల్లిస్తామని చెప్పారు. 500 గృహాలు దాటిన ప్రాంతాల్లో మెటీరియల్ నిల్వ ఉంచేందుకు గోడౌన్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ పాల్గొన్నారు.

## రామతీర్థంలో సీతారాముల విగ్రహాల ప్రతిష్ట

ప్రజాశక్తి - నెల్లిమర్ల (విజయనగరం)



విజయనగరం జిల్లా రామతీర్థంలోని సీతారామస్వామి ఆలయంలో సీతారామలక్ష్మణుల విగ్రహాలను ప్రతిష్టించారు. టిటిడి రూపొందించిన ఈ నూతన విగ్రహాలను గురువారం ఆలయంలో ప్రతిష్ట చేశారు. దేవాదాయశాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ డి.భ్రమరాంబ పర్యవేక్షణలో శ్రీవెంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యాన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. టిటిడి నుంచి విగ్రహాలను తెప్పించిన తరువాత ఈ నెల 25న ప్రతిష్ట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వివిధ కార్యక్రమాల అనంతరం ఈ రోజు ప్రతిష్టించారు. బోడికొండపై ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకూ సీతారామలక్ష్మణుల విగ్రహాలను ఇక్కడే ఉంచి నిత్య ఆరాధన, కైంకర్యాలను నిర్వహిస్తారు. ఏడాదిలోగా కొండపై ఆలయాన్ని నిర్మించి, విగ్రహాలను ప్రతిష్టించాలని దేవాదాయశాఖ అధికారులు భావిస్తున్నారు.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence
**Laurus Labs Limited**
CIN: L24239AP2005PLC047518
**Registered Office:** Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531021, Andhra Pradesh
**Corporate Office:** 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana
Phone: +91 40 6659 4333; Fax: +91 40 6659 4320
Email: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

**NOTICE OF RECORD DATE**

NOTICE is hereby given pursuant to the provisions of Section 91 of the Companies Act, 2013 and rules made thereunder and the Regulations 42 and 43 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, that the Board of Directors at their meeting held on January 28, 2021 approved for the payment of 2nd interim dividend for FY 2020-21 @ 40 Paise (20%) per share of Face Value of Rs. 2/- each and "February 09, 2021" is fixed as "Record Date" for determining the eligibility of the Shareholders and the Dividend amount will be paid on or after February 18, 2021.
Further, the notice is also available on the website of the Company at www.lauruslabs.com.

By Order of the Board
For **Laurus Labs Limited**
Place: Hyderabad
Date: January 28, 2021
Sd/- **G.Venkateswar Reddy**
Company Secretary

## 3న జిల్లా కేంద్రాల్లో జాతీయ నిరసన దినం

### కార్మిక సంఘాల ఐక్యవేదిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 3న అన్ని జిల్లా కేంద్రాల్లో జాతీయ నిరసన దినాన్ని పాటించాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. విజయవాడ దాసరి భవన్‌లో కార్మిక సంఘాల రాష్ట్ర నాయకుల సమావేశం గురువారం జరిగింది. కేంద్ర కార్మిక సంఘాల ఆలిండియా కమిటీ ఇచ్చిన జాతీయ నిరసన దినాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని ఐక్యవేదికలోని రాష్ట్ర కమిటీలు నిర్ణయించాయి. ఈ పిలుపును అన్ని జిల్లాల్లో జయప్రదం చేయాలని పిలుపునిచ్చాయి. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను అవలంభించడం, కార్పొరేట్ల ప్రయోజనాల కోసం శ్రామికుల హక్కులను కాలరాస్తున్న క్రమంలో కార్మిక కోడ్‌లు, విద్యుత్ బిల్లు-2020ను రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించకూడదని, ప్రైవేటీకరణ విధానాలు విడనాడాలని, పేద కార్మికుల కుటుంబాలకు ఆర్థిక, ఆహార సహాయాన్ని అందించాలని డిమాండ్ చేసింది. కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్దఎత్తున ధర్నాలు నిర్వహించాలని, పని ప్రదేశాల్లో, పారిశ్రామిక కేంద్రాలు, ప్రాంతాల్లో కార్మికులను సమీకరించాలని, లేబర్ కోడ్ కాపీలను దగ్ధం చేయాలని ఐక్యవేదిక పిలుపునిచ్చింది. సమావేశంలో ఆర్.రవీంద్రనాథ్, టి.తాతయ్య (ఎఐటియుసి), ఎ.వి.నాగేశ్వరరావు (సిఐటియు), పివి సుందరరామరాజు (టియుసిసి), కె.సుధీర్ (ఎఐయుటియుసి), శ్రీనివాసరావు (ఐఎఫ్‌టియు), ఎన్.ఈశ్వర్ (ఎఐసిసిటియు) హాజరయ్యారు.

## "ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి తొత్తులు కాదు"

**ఆదోని (కర్నూలు) :** ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి తొత్తులు కాదని, హక్కులకు భంగం కలిగితే ఉద్యమిస్తామని ఎపి ఎన్‌జిఒస్ జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బండి శ్రీనివాసులు హెచ్చరించారు. ఆదోని పట్టణంలో ఎపిఎన్‌జిఒస్ డివిజన్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన సదస్సులో వారు మాట్లాడారు. కరోనా పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనే తమ ప్రాణాలకు భరోసా ఏదని ప్రశ్నించామే తప్పా ఎన్నికల్లో పాల్గొనబోమని చెప్పలేదన్నారు. తమ సమస్యలను రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఆధిత్యనాథ్ దృష్టికి తీసుకెళ్లగా సౌకర్యాల కల్పనకు, కరోనా వల్ల ప్రాణ హాని జరిగితే రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తామని హామీ ఇవ్వడంతోనే ఒప్పుకున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాలు తొత్తులుగా మారాయని టిడిపి ఆరోపించడం సమంజసం కాదన్నారు. ఎమ్మెల్సీగా కొనసాగుతున్న అశోక్‌బాబు ఉద్యోగులను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు.

## కౌలు రైతుల ఆత్మహత్యలు

ప్రజాశక్తి-గుడ్లూరు/కంచికచర్ల

అప్పుల బాధ తాళలేక ఇద్దరు కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఒంగోలు, కృష్ణా జిల్లాలో గురువారం చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లా గుడ్లూరు మండలం మిట్టపాలెం గ్రామానికి చెందిన రైతు ఎం. వెంకట్రావు (35) ఎకరా సొంతపొలంతోపాటు 10 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. మినుము పంట సాగు కోసం సుమారు రూ.ఆరు లక్షలు అప్పు చేశారు. అకాల వర్షాలతో పంట మొత్తం దెబ్బతిన్నది. రుణదాతల నుంచి ఒత్తిడి అధికమవ్వడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

కృష్ణాజిల్లా కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామానికి చెంది న కౌలురైతు సిరివేరు శివరామకృష్ణ (34) పదెకరాలు కౌలుకు తీసుకుని, అందులో పత్తి, మిర్చి పంట సాగు చేశాడు. భారీ వర్షాలతో పంట మొత్తం తుడిచిపెట్టుకు పోవడంతో మళ్లీ పంట సాగు చేశాడు. సాగు కోసం మొత్తం రూ.10 లక్షలు అప్పు చేశాడు. పంట దిగుబడి సరిగా రాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి లోనయ్యాడు. అప్పులు తీరే దారిలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



శివరామకృష్ణ

www.bgrcorp.com
BGR ENERGY
**బిజిఆర్ ఎనర్జీ సిస్టమ్స్ లిమిటెడ్**
**నమోదిత కార్యాలయం:** ఎ-5, పన్నంగడు ఇండస్ట్రీయల్ ఎస్టేట్, రామాపురం పోస్ట్, సుళ్లూరుపేట తాలుకా, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524401. ఫోన్: +91 44 27948249
ఇ-మెయిల్: compliance@bgrenergy.com సిఐఎన్: L40106AP1985PLC005318

**నోటీసు**

సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోసర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47 యొక్క నిబంధనలను అనుసరిస్తూ ప్రకటన ఇవ్వడమేమనగా, డిసెంబర్ 31, 2020 న ముగియనున్న త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ఆమోదించడానికి మరియు పరిగణించడం కొరకు కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరక్టర్ల యొక్క సమావేశం ఫిబ్రవరి 12, 2021 అనగా శుక్రవారం జరుపబడును.
దీనికి సంబందించిన సమాచారం కంపెనీ వెబ్‌సైట్ అనగా www.bgrcorp.com మరియు స్టాక్ ఎక్స్చేంజ్‌ల వెబ్‌సైట్ www.nseindia.com మరియు www.bseindia.com లో అందుబాటులో ఉంటుంది.

**బిజిఆర్ ఎనర్జీ సిస్టమ్స్ లిమిటెడ్ తరపున**
ప్రదేశం: చెన్నై
తేది: జనవరి 28,2021.
**అర్. రమేష్ కుమార్**
**డైరెక్టర్ & సెక్రటరీ**

## నిధుల మళ్లింపులతో... సవరణ బడ్జెట్టే పెద్ద సవాల్

- తయారీలో శాఖల మల్లగుల్లాలు
- లెక్కలు తేలక ఇబ్బందులో అధికారులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

నిధుల మళ్లింపు అధికారులకు తలనొప్పులు సృష్టిస్తోంది. దీంతో 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సవరణ బడ్జెట్‌ను సిద్ధం చేసేందుకు అధికారులు తలలు పట్టుకుంటున్నారు. వచ్చిన ఆదాయం, చేసిన ఖర్చు వంటి అంశాలపై ఏటా సవరణ బడ్జెట్‌ను తయారుచేసి శాసనసభకు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. గత కొన్నేళ్లుగా బడ్జెట్ ప్రతిపాదనలకు, వాస్తవ ఆదాయ వ్యయాలకు మధ్య పొంతన లేకుండా పోతోంది. అందుకే సవరణ బడ్జెట్ రూపకల్పన ఇబ్బందికరంగా మారుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

కొనసాగుతున్న ఆర్థిక సంవత్సరంలో పలు శాఖలకు కేటాయించిన నిధులను వేరే శాఖల అవసరాలకు పెద్ద మొత్తంలో బదలాయించారు. జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అభివృద్ధి కన్నా సంక్షేమానికి ఎక్కువ శ్రద్ధ చూపించడంతో అందుకు తగ్గట్టుగానే నిధులు కూడా వేల కోట్లలో కావాల్సి వచ్చింది. ముందుగా బడ్జెట్‌లో రోడ్లు, నీటిపారుదల, ఇతర నిర్మాణ, అభివృద్ధి రంగాలకు నిధులను కేటాయించినప్పటికీ, తరువాత ఆ నిధులను పలు సంక్షేమ కార్యక్రమాలకు మళ్లించారు. ఈ సమయంలోనే సవరణ బడ్జెట్ సిద్ధం చేయాల్సి వచ్చింది. కేటాయించిన నిధులకు, విడుదల చేసిన నిధులకు మధ్య పొంతన లేకపోవడంతో సవరణ బడ్జెట్ రూపకల్పనలోనూ ఇబ్బందులు కలుగుతున్నట్లు అధికారులు వాపోతున్నారు. అనుకున్న దానికన్నా తక్కువగా నిధులు రావడంతో ఆ విషయాన్నే సవరణ బడ్జెట్‌లో కూడా చూపించాల్సి ఉంటుంది. దీనివల్ల వాస్తవ బడ్జెట్ ప్రతిపాదనలే తప్పుగా రుజువయ్యే పరిస్థితి ఉంటుందని వారంటున్నారు. అందుకే సవరణ బడ్జెట్‌ను ఆచితూచి తయారు చేయాల్సి ఉంటుందని, ఇదే అంశంపై ఆర్థిక శాఖతో కూడా చర్చిస్తున్నామని ఒక అధికారి వ్యాఖ్యానించారు.



ఉపాధ్యాయులను వివరాలు అడుగుతున్న పిఒ

## అనుమానాస్పదస్థితిలో ఆశ్రమ విద్యార్థి మృతి

ప్రజాశక్తి-అడ్డతీగల (తూర్పుగోదావరి జిల్లా)

తూర్పుగోదావరి జిల్లా ఏజెన్సీ గంగవరం మండలంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. అడ్డతీగల మండలం పైడిపుట్టకు చెందిన పరదా ప్రవీణ్ కుమార్ దొర (14) గంగవరంలోని ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. పాఠశాలలోని స్టాఫ్ రూమ్‌లోనే ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విద్యార్థులు గమనించి పాఠశాల సిబ్బందికి సమాచారం ఇచ్చారు. మృతుడి తల్లిదండ్రులు, బంధువులు పాఠశాల వద్దకు చేరుకుని ప్రవీణ్ కుమార్ మృతికి సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని, తమకు న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. ఎస్ఐ షరీఫ్, రంపచోడవరం ఐటిడిఎ పిఒ ప్రవీణ్ ఆదిత్య ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడారు. న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బేవరేజస్ హమాలీలకు యూనిఫామ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బేవరేజస్ హమాలీలకు ఒక్కొక్కరికి రెండు జతల యూనిఫామ్, కుట్టు కూలి, ఒక జత బూట్లకు కలిపి రూ.1,941 అందించనున్నట్లు ఎపిఎస్‌బిసిఎల్ కార్పొరేషన్ తెలి పింది. ఈ మేరకు బుధవారం సర్క్యులర్ విడుదల చేసింది. ఎపిఎస్‌బిసిఎల్ డిపోస్ హమాలీస్ యూనియన్ (సిఐటియు) కృషి ఫలితంగా హమాలీలకు యూనిఫామ్‌లు వచ్చినందుకు యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు సంతోషం వ్యక్తం చేశారు. సర్క్యులర్ జారీ చేసిన కార్పొరేషన్ అధికారులకు గురువారం విడుదల చేసిన ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence
**Laurus Labs Limited**
**Regd.Office:** Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
**Corp.Office:** 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad - 500034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 040 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com
**(CIN: L24239AP2005PLC047518)**
Extract of Unaudited Consolidated Financial Results of Laurus Labs Limited for the quarter and nine months ended December 31, 2020 which are prepared in compliance with Indian Accounting Standards.
(₹ in Crores)

| SL. No. | Particulars | Quarter ended | | | Nine months ended | | Year ended |
|---|---|---|---|---|---|---|---|
| | | 31-Dec-20 | 30-Sep-20 | 31-Dec-19 | 31-Dec-20 | 31-Dec-19 | 31-Mar-20 |
| | | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Audited) |
| 1 | Total revenue from operations | 1,288.42 | 1,138.84 | 729.59 | 3,401.58 | 1,992.58 | 2,831.72 |
| 2 | Net Profit for the period (Before tax, Exceptional and/or Extraordinary items) | 364.16 | 314.31 | 81.71 | 899.94 | 166.87 | 293.61 |
| 3 | Net Profit for the period before tax (After Exceptional and/or Extraordinary items) | 364.16 | 314.31 | 81.71 | 899.94 | 166.87 | 293.61 |
| 4 | Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items) | 272.85 | 242.27 | 73.47 | 686.90 | 145.12 | 255.27 |
| 5 | Total Comprehensive Income for the period | 273.34 | 250.68 | 73.57 | 696.53 | 145.74 | 243.90 |
| 6 | Equity Share Capital | 107.32 | 107.20 | 106.91 | 107.32 | 106.91 | 106.91 |
| 7 | Reserves (Excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet | | | | | | 1,662.86 |
| 8 | Earnings Per Share (Of ₹ 2/- each) | | | | | | |
| | 1. Basic : ₹ * | 5.09 | 4.53 | 1.38 | 12.83 | 2.72 | 4.79 |
| | 2. Diluted : ₹ * | 5.07 | 4.50 | 1.38 | 12.78 | 2.72 | 4.79 |

* Not annualised for quarter and nine months ended. The equity shares of the Company of ₹ 10/ has been sub-divided into 5 equity shares of ₹ 2/- each w.e.f. September 30, 2020, accordingly EPS has been restated for all the periods presented.

**Notes :**
1. Additional information on Unaudited standalone financial results for the quarter and nine months ended December 31, 2020
(₹ in Crores)

| SL. No. | Particulars | Quarter ended | | | Nine months ended | | Year ended |
|---|---|---|---|---|---|---|---|
| | | 31-Dec-20 | 30-Sep-20 | 31-Dec-19 | 31-Dec-20 | 31-Dec-19 | 31-Mar-20 |
| | | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Audited) |
| 1 | Total revenue from operations | 1,272.27 | 1,127.30 | 720.99 | 3,369.98 | 1,968.11 | 2,797.34 |
| 2 | Profit before tax | 356.92 | 312.49 | 85.93 | 878.25 | 175.54 | 304.48 |
| 3 | Profit after tax | 266.96 | 237.59 | 77.95 | 663.33 | 154.52 | 267.05 |
| 4 | Total Comprehensive Income for the period | 266.54 | 245.94 | 77.92 | 672.87 | 155.49 | 257.43 |

2. The above is an extract of the detailed format of Quarterly/Nine months ended Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Nine months ended Financial Results are available on the websites of the Stock Exchanges and the Company namely www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com
3. The above financial results of the Company as reviewed by the Audit Committee has been approved by the Board of Directors at its meeting held on January 28, 2021.

By order of the Board
For **Laurus Labs Limited**
Place: Hyderabad
Date : January 28, 2021
**Dr. Satyanarayana Chava**
Whole Time Director & Chief Executive Officer

## బంగారం కొనడం తగ్గించారు

- 25 ఏళ్ల కనిష్టానికి డిమాండ్
- 2020లో 446 టన్నులకు పతనం
- లాక్‌డౌన్, అధిక ధరల ఎఫెక్ట్
- అధిక ధరలతో పెరుగుతోన్న స్మగ్లింగ్



**న్యూఢిల్లీ :** భారత్‌లో బంగారం కొనుగోళ్లు అమాంతం పడిపోయాయి. కరోనా సంక్షోభ సమయంలో సరైన కార్యాచరణ లేకుండా ప్రకటించిన లాక్‌డౌన్ నిబంధనలు, అధిక పసిడి ధరలు డిమాండ్‌ను దెబ్బ తీశాయని ఓ రిపోర్ట్‌లో వెల్లడయ్యింది. లాక్‌డౌన్ దెబ్బకు ఉద్యోగాలు ఊడటం, వేతనాల తగ్గింపు, కొత్తగా ఉపాధి కల్పన లేకపోవడంతో అపరంజీని కొనేవారు తగ్గిపోయారు. గురువారం వాల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యుజిసి) వెల్లడించిన రిపోర్ట్ ప్రకారం.. 2020లో పసిడి డిమాండ్ 446 టన్నులకు పడిపోయి.. 25 ఏళ్ల కనిష్టానికి దిగజారింది. 2019లో 690 టన్నుల బంగారం అమ్మకాలు జరిగాయి. ఇదే సమయంలో అభరణాలకు 545 టన్నుల డిమాండ్ నమోదయ్యింది. గడిచిన ఏడాదిలో పసిడి అభరణాల డిమాండ్ ఏకంగా 42 శాతం క్షీణించి 316 టన్నులకు పడిపోయింది. బంగారంపై పెట్టుబడులు 11 శాతం తగ్గి 130 టన్నులకు దిగజారింది. 2019లో రూ.146 టన్నుల పెట్టుబడులు నమోదయ్యాయి.

విలువ పరంగా 2020లో పసిడి డిమాండ్ 14 శాతం క్షీణించి రూ.1.88 లక్షల కోట్లకు తగ్గింది. 2019లో ఈ విలువ రూ.2.17 లక్షల కోట్లుగా చోటు చేసుకుంది. ఇదే సమయంలో రూ.1.71 లక్షల కోట్ల అభరణాలకు డిమాండ్ నెలకొనగా.. గతేడాది ఇది 22 శాతం కోల్పోయి రూ.1.33 లక్షల కోట్లుగా నమోదయ్యింది. ఏడాదికేడాదితో పోల్చితే 10 గ్రాముల బంగారం ధర 42,182కు ఎగిసింది. 2019లో ఈ విలువ రూ.31,542గా ఉంది. గతేడాది పసిడి దిగుమతులు 47 శాతం తగ్గి 344 టన్నులుగా చోటు చేసుకున్నాయి. 2019 ఇది 647 టన్నులుగా ఉంది. కరోనా నుంచి క్రమంగా సాధారణ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో తిరిగి దశల వారిగా పసిడి డిమాండ్ సాధారణ స్థితికి రానుందని డబ్ల్యుజిసి ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సోమసుందరం పిఆర్ అంచనా వేశారు. ప్రస్తుతం డిపాజిట్లపై వస్తున్న అల్ప వడ్డీ రేట్లు బంగారానికి డిమాండ్ పెంచే అవకాశాలున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా ప్రస్తుత అధిక పన్నులు, హెచ్చు ధరలు బంగారం స్మగ్లింగ్ పెరగడానికి దోహదం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## సెన్సెక్స్ 47వేల మార్క్ ఫట్

- ఐదో రోజూ భారీ నష్టాలు
- రిలయన్స్‌ను వీడని పతనం

**ముంబయి :** కేంద్ర బడ్జెట్‌కు ముందు దేశీయ స్టాక్ మార్కెట్లలో ఊహించని పతనం కొనసాగుతోంది. వరుసగా ఐదో సెషన్‌లోనూ దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. గురువారం అమ్మకాల వరదలో బిఎస్ఇ సెన్సెక్స్ కీలకమైన 47వేల మార్క్‌ను కోల్పోయింది. తుదకు 535.6 పాయింట్లు లేదా 1.13 శాతం పతనమై 46,874.36కు దిగజారింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 150 పాయింట్లు క్షీణించి 13,817 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 891 పాయింట్లు కోల్పోగా... నిఫ్టీ 13,713 కనిష్టాన్ని చవి చూసింది. ప్రధానంగా జనవరి డెరివేటివ్ కాంట్రాక్టుల గడువుకు చివరి రోజు కావడంతో మార్కెట్లు అమ్మకాలను ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. వారం రోజుల క్రితం 50వేల మార్క్‌కు ఎగిసిన సెన్సెక్స్ వరుస నష్టాలతో మదుపర్లు బెంబేలెత్తుతున్నారు. గడిచిన ఐదు సెషన్లలో సెన్సెక్స్ 3500 పాయింట్ల పైగా పతనం కావడంతో సగటు రిటైల్ మదుపర్లు తీవ్ర నష్టాలతో బోరుమంటున్నారు. వరుసగా నాలుగో సెషన్‌లోనూ రిలయన్స్ ఇండస్ట్రీస్ పతనం కొనసాగింది. ఈ కంపెనీ 0.98 శాతం కోల్పోయి రూ.1,876.60కు పడిపోయింది.

నిఫ్టీలో రియాల్టీ అత్యధికంగా 2.20 శాతం, ఐటి 2.18 శాతం, ఎఫ్ఎంసిజి 1.91 శాతం చొప్పున విలువ కోల్పోయాయి.